క్లుప్తంగా

మట్టి గణపతుల తయారీ



కామారెడ్డి అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వృక్షశాస్త్ర, అటవీశాస్త్ర, రసాయనిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేసి ప్రదర్శించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ విశ్వప్రసాద్, అధ్యాపకులు దినకర్, శ్రీనివాస్, రాజేందర్, శ్రీవల్లి, శ్రీలత, స్వాతి, రాజశ్రీ, మానస, శ్రీలత, శారద, వెన్నెల, వర్షిణి, రమణ, ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి



రాజంపేట: నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో బాలకృష్ణ అన్నారు. మండలంలోని పెద్దాయిపల్లి గ్రామంలో శనివారం ఉపాధిహామీ పనుల్లో భాగంగా చేపడుతున్న మొక్కల ప్లాంటేషన్ పనులను ఆయన పరిశీలించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలను నాటాలని సూచించారు. ఏపీవో శృతి, టీఏ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి సోని, ఫీల్డ్ అసిస్టెంట్ రాజనర్స్ ఉన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



ఎల్లారెడ్డి: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ అన్నారు. ఎల్లారెడ్డి బస్టాండ్‌లో శనివారం డ్వాక్రా సంఘం మహిళలు తయారు చేసిన తినుబండారాలను విక్రయించారు. ఈసందర్భంగా ఆయన విక్రయ కేంద్రాన్ని పరిశీలించి, మాట్లాడారు. మహిళలు వ్యాపారరంగంలో రాణించాలని అన్నారు. మెప్మాసిబ్బంది, మహిళలు తదితరులున్నారు.

యూరియా వాడకం తగ్గించాలి



ఎల్లారెడ్డిరూరల్: పంటపొలాల్లో యూరియా వాడకం తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్త అనిల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆజామాబాద్ గ్రామంలో శనివారం ఆయన రైతులతో మాట్లాడారు. కాండంతొలుచు పురు గు నివారణకు కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ మందులను పిచికారి చేయాలని అన్నారు. ఏడీఏ సుధామాధురి, రైతులు తదితరులున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి డివిజన్ సబ్ యూనిట్ అధికారి గోవిందరెడ్డి అన్నారు.మండలంలోని సురాయిపల్లి తండాలో శనివారం ఆయన వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధుల పట్ల తండావాసులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్యురాలు రాంబాయి, ఠాగూర్, వైద్య సిబ్బంది చంద్రకళ, హిమచందన, సరస్వతీ, ఇందిర, గంగమణి, రాజమణి, స్వప్న, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): పీహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీడీవో నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. పీహెచ్‌సీలోని రోగులతో మాట్లాడారు. వైద్య సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఎంపీవో మలహరి, వైద్యురాలు రాంబాయి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

అద్దె భవనాల్లో ఇంకెన్నాళ్లు?



ఎంఈవో కార్యాలయంలో కొనసాగుతున్న ఎంపీడీవో కార్యాలయం



సొసైటీ కార్యాలయంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయం

- బీబీపేటలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కరువు
- ఇబ్బందుల్లో సిబ్బంది, ప్రజలు
- పట్టించుకోని పాలకులు

బీబీపేట: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన జిల్లాలు, నూతన మండలాలు ఏర్పాటు దిశగా అప్పటి ప్రభుత్వం అడుగులు వేసి జిల్లాలోని కొన్ని మండలాలను ప్రకటించింది. అందులో భాగంగా దోమకొండ మండలం నుంచి బీబీపేట విడిపోయి 2017లో మండలంగా ఏర్పడడంతో మండలవాసులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలో కొన్ని కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతుండగా మరికొన్ని కార్యాలయాలు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉన్నటువంటి భవనాలు కొనసాగుతున్నాయి. అయితే నూతన మండలంగా ఏర్పడి 8 ఏళ్లు కావస్తున్న ఇప్పటివరకు మండల కేంద్రంలో ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయం నిర్మాణం జరగలేదు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రం మోక్షం లభించకపోవడంతో కార్యాలయాల ఉద్యోగులు, మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాలకు నెలనెలా అద్దె చెల్లించడం భారంగానే ఉంటుంది. అంతేకాకుండా ఇంటి యజమానులు ఎప్పుడు వెళ్లిపొమ్మంటే అప్పుడు ఖాళీ చేయాల్సి వస్తుందని ఆయా శాఖల అధికారులు పేర్కొంటున్నారు.

ఇదీ పరిస్థితి..

మండలంలో కేవలం ఒక విద్యావనరుల కేంద్రం భవనం మాత్రమే నిర్మాణం అయింది. మండలంలో 11 గ్రామాలు ఉండగా ఆయా గ్రామాల నుంచి నిత్యం ప్రజలు ప్రతి కార్యాలయానికి వస్తూ వెళ్తుంటారు. కానీ ఆయా కార్యాలయాల్లో కనీసం కూర్చోవడానికి కూడా సరిగ్గా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. మండల సమాఖ్య భవనం అద్దె భవనంలో కొనసాగుతుంది. అలాగే తహసీల్దార్ కార్యాలయం వ్యవసాయ శాఖ కార్యాలయ భవనంలో కొనసాగుతుంది. ఎంఈవో కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయం కొనసాగుతుంది. గ్రామ పంచాయతీ భవనం వెనుక భాగంలో గ్రామ మహిళా సంఘం కొనసాగుతుంది. మండల పశువైద్యశాల పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో వైద్యులు సేవలు చేయడం కూడా ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి, నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



గాంధారిలో తహసీల్దార్ రేణుకా చౌహాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు



బాన్సువాడలో...



భిక్కనూరులో..

గాంధారి(ఎల్లారెడ్డి)/బాన్సువాడ/మాచారెడ్డి/భిక్కనూరు: అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం పలు మండలాల్లోని తహసీల్దార్లకు వినతిపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వర్షాలతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, ఆడ బిడ్డలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని, కల్యాణ లక్ష్మి పథకంలో రూ. లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలన్నారు. బ్యాంకులో పంట రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు రూ.2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వివిధ మండలాల అధ్యక్షులు మధుసూదన్ రావు, మోజీరామ్ నాయక్, మజ్జిగ శ్రీనివాస్, ఉప్పరి రమేష్, కోనాల గంగారెడ్డి, నాయకులు పైడిమల్ లక్ష్మినారాయణ, శంకర్‌గౌడ్, శ్రీనివాస్, సాయిలు, మోహన్‌రెడ్డి, చిరంజీవి, చీకట్ల రాజు, మహేష్, రామకృష్ణ, గంగారం, అనీల్, సాయిబాబా, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్, శంకర్, భూమేష్, అత్తెలి తిర్మలేష్, నేతలు పొన్నాల రంజిత్, కుంట లక్ష్మరెడ్డి, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి





నాగిరెడ్డిపేటలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు.. ఎల్లారెడ్డిలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మంజీర పరివాహక ప్రాంతంలో పంటలు నీటమునిగి నష్టపోయిన రైతులకు తగిన పరిహారం చెల్లించాలని నాగిరెడ్డిపేట మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండలంలోని మంజీర పరివాహక ప్రాంతంలోగల గోలిలింగాల, చీనూర్, వాడి, నాగిరెడ్డిపేట, లింగంపల్లి, తాండూర్, మాటూర్, మాసాన్‌పల్లి తదితర గ్రామాల్లో సుమారు 3వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయన్నారు. భారీవర్షాల కారణంగా ఇళ్లు కూలిపోయిన బాధితులకు నూతనంగా ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

ఎల్లారెడ్డి: రైతుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు సన్న వడ్ల బోనస్ రూ.500 చెల్లించి ఆదుకోవాలని, పోచారం కాలువ ద్వారా నీటి సరఫరాకు కెనాల్‌లో ఉన్న పొదలను తొలగించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రా మాల్లో పిచ్చికుక్కల బెడదను నివారించాలని వారు కోరారు. నాయకులు పెద్దెడ్ల నర్సింలు, రాజేష్, దేవేందర్, మర్రి బాలకిషన్, ఎస్ఎన్ రెడ్డి, ప్యాలాల రాములు, నరేష్, నర్సింహా రెడ్డి, అశోక్, రాములు, శంకర్, సాయిరెడ్డి, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): పాఠశాలల్లో చదువుకుంటున్న బీడీ కార్మికుల పిల్లలకు కేంద్ర ప్రభు త్వం ఉపకార వేతనాలు అందజేస్తుందని సదాశివనగర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నుంచి పీజీ వరకు ఈ ఉపకార వేతనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రీ మెట్రిక్ కేటగిరిలో 1–10వ తరగతి చదివే విద్యార్థులు ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అలాగే పోస్ట్ మెట్రిక్ కేటగిరిలో ఇంటర్ ఆపై ఉండే కోర్సులను చదివే విద్యార్థులు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేపు సంగంలో వైద్య శిబిరం

నస్రుల్లాబాద్: మండలంలోని సంగం గ్రామంలో కోనేరు చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్టు చైర్మన్ కోనేరు శశాంక్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా మెడికవర్ ఆస్పత్రి డాక్టర్లతో ప్రజలకు ఉచితంగా ఈసీజీ, బీపీ, షుగర్, పల్స్ రేట్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఉచితంగా మందులు అందిస్తారన్నారు. ఈ అవకాశంను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.

అర్బన్ పార్క్ పనులు వేగవంతం చేయాలి



ఎల్లారెడ్డి: పట్టణంలోని అర్బన్ పార్క్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డీఎఫ్‌వో నికిత అన్నారు. పార్క్ నిర్మాణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హరితహారంలో భాగంగా నాటే మొక్కలలో 20 శాతం పండ్ల మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. బాన్సువాడ ప్రాంతంలో కొత్తగా పది ఎకరాల అటవీ భూముల్లో మొక్కలు నాటినట్లు చెప్పారు. ఆర్ఎఫ్ఆర్ పట్టా ఉన్న రైతులు ఫారెస్ట్ భూమిని తిరిగి ఆక్రమించినట్లు తేలితే పట్టాను రద్దు చేస్తామని తెలిపారు. ఎఫ్ఆర్‌వో చరణ్ తేజ, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు తదితరులున్నారు.

మల్బరీ సాగుతో లాభాలు



బీబీపేట: రైతులు మల్బరీ సాగు చేసుకోవాలని తద్వారా మంచి లాభాలు సాధించవచ్చని జిల్లా పట్టు పరిశ్రమ అధికారి ఐలయ్య అన్నారు. మండలంలోని యాడారం గ్రామంలో నవీన్‌రావు అనే రైతు పది ఎకరాల్లో సాగు చేస్తున్న మల్బరీ తోటను శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా రైతుకు పలు సలహాలు అందించారు. అంతేకాకుండా మల్బరీ సాగు చేయడం పట్టు పురుగుతో నెలవారి ఆదాయం కూడా సంపాదించవచ్చని అన్నారు. ఒకసారి మల్బరీ మొక్క నాటితే ఏళ్ల పాటు లాభాలు ఆర్జించవచ్చన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ నాగేందర్‌లు ఉన్నారు.

త్రిలింగేశ్వరాలయంలో కొండచిలువ ప్రత్యక్షం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని తాండూర్ గ్రామశివారులోగల త్రిలింగేశ్వరాలయంలో శనివారం భారీ కొండచిలువ ప్రత్యక్షమయింది. ఆలయ గర్భగుడిలో కొండచిలువను గమనించిన ఆలయకమిటీ సభ్యులు స్థానిక ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. నాగిరెడ్డిపేట ఎఫ్ఆర్‌వో వాసుదేవ్ తమ సిబ్బందితో ఆలయానికి చేరుకొని కొండచిలువను గొనెసంచిలో బంధించి రిజర్వ్ ఫారెస్ట్‌లో వదిలేశారు. డిప్యూటీ ఎఫ్ఆర్‌వో రవికుమార్, ఆలయకమిటీ చైర్మన్ దత్తు,ఫారెస్ట్ బీట్ఆఫీసర్ నవీన్ తదితరులున్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలి





కోనాపూర్‌లో రైతులకు సూచనలు ఇస్తున్న ఏఈవో జ్ఞానేశ్వర్.. గాంధారి మండలంలో..

బాన్సువాడ రూరల్: వరిపంటలో ఆకు ముడత తెగులు నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలని కోనాపూర్ క్లస్టర్ ఏఈవో జ్ఞానేశ్వర్ అన్నారు. మండలంలోని కోనాపూర్‌లోగల వంట పొలాల్లో శనివారం ఆయన రైతులతో కలిసి పర్యటించారు. వరిలో తెగుళ్ల నివారణ చర్యలను సూచించారు. రైతులు తెగుళ్ల నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ లేదంటే క్లోరాంట్రానిపోల్ 0.25 మందును పిచికారీ చేయాలన్నారు.

పంటపొలాల పరిశీలన

గాంధారి(ఎల్లారెడ్డి): మండల పరిధిలోని గుర్జాల్, గుర్జాల్ తండా శివారులో శనివారం ఏవో రాజలింగం క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించారు. సోయాబీన్, మొక్కజొన్న, పత్తి, వరి, కంది తదితర పంటలను పరిశీలించి సంబంధిత రైతులకు సస్యరక్షణ చర్యల గురించి సూచించారు.

సంక్షిప్తం

సురవరానికి ఘన నివాళి



బాన్సువాడ: పట్టణంలో శనివారం సీపీఐ నేత సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. సురవరం మృతి పార్టీకి తీరనిలోటని అని నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు అన్నారు. నాయకులు శంకర్, భూమయ్య, సాయిలు, పుట్టి సాయిలు, రాపర్తి సాయిలు, అంజయ్య, గంగాధర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



కామారెడ్డి అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్ అంతరిక్ష పరిశోధన దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో చర్చా వేదిక నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. భౌతిక శాస్త్రం విభాగాధిపతి రాజేందర్, అధ్యాపకులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, సుమలత, సరిత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ మండలంలో..



బాన్సువాడ రూరల్: మండలంలోని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ.. విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా చంద్రుని దక్షిణ ధృవాన్ని చేరుకున్న రోజు ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహిస్తారని తెలిపారు. అధ్యాపకులు బున్ని వినయ్‌కుమార్, చిరంజీవి, కృష్ణ, పోతరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సహ చట్టం పరిరక్షణపై అవగాహన

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు శనివారం సమాచార హక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, హెచ్ఎం వేణుగోపాల్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వైద్య శిబిరం



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులందరికీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు అందజేశారు.

మర్పల్లి గ్రామంలో..



నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని మర్పల్లి గ్రామంలో శనివారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు దగ్గు, జలుబుతోపాటు జ్వరాలకు గురైన రోగులకు మందులు అందించారు. పిట్లం ఏఎంసీ చైర్మన్ మనోజ్‌కుమార్‌పటేల్, మల్లికార్జున్, రోహిత్, పుష్ప, సవిత ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలని ఇంటర్ జిల్లా నోడల్ అధికారి షేక్ సలామ్ సూచించారు. లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డేలో ఆయన పాల్గొని మాట్లాడారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలను తిలకించారు. ప్రిన్సిపాల్ నరేందర్, అధ్యాపకులు దుర్గయ్య, రాజయ్య, నాగు, శివకుమార్, ఆనంద్‌రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని జంగమాయిపల్లిలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత శనివారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. పనులను నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మాజీ ఏఎంసీ చైర్మెన్లు వెంకట్రాంరెడ్డి, కృష్ణాగౌడ్ తదితరులున్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని మోటివేషన్ వ్యాఖ్యాత బండారు సంజీవులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మాదక ద్రవ్యాల నిరోధకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. ప్రిన్సిపాల్ యూసూఫ్ హుస్సేన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓంశాంతి భవన నిర్మాణానికి మొరం విరాళం

భిక్కనూరు: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఓంశాంతి భవన నిర్మాణానికి కౌసల్య ఫౌండేషన్ చైర్మన్ జ్ఞానప్రకాశ్‌రెడ్డి రూ.75వేల విలువ చేసే 30 ట్రాక్టర్ల మొరం, 3 ట్రాక్టర్ల ఇసుకను శనివారం అందజేశారు. ఈసందర్భంగా ఓంశాంతి ప్రతినిధులు అయనకు కృతజ్ఞతలు తెలిపారు.

లైబ్రరీలో అన్నదానం

కామారెడ్డి అర్బన్: అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో అన్నప్రసాద వితరణ చేశారు. నిరంతర అన్నప్రసాద సేవ కోసం దాతలు ఇస్కాన్‌ను సంప్రదించాలని కామారెడ్డి కేంద్రం ఇన్‌చార్జి వెంకటదాస్ ప్రభు కోరారు.

పరుగు పందెంలో విద్యార్థుల ప్రతిభ

బాన్సువాడ రూరల్: కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుగు పందెం పోటీల్లో మండలంలోని కొత్తాబాది జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన కడవాత్ బిందు, బోడ నరేందర్‌లు 600 మీటర్ల పరుగు పందెంలో రెండోస్థానం సాధించి సిల్వర్ మెడల్స్ సాధించారు. శనివారం ఇరువురు విద్యార్థులను హెచ్ఎం శ్రీనివాస్ అభినందించారు.

వీధి దీపాలు వెలిగేలా చూడాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండల కేంద్రంలోని అన్ని కాలనీల్లో విద్యుత్ వీధి దీపాలు వెలిగేలా చూడాలని బీజేపీ నాయకులు కోరారు. ఈమేరకు వారు శనివారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ వెంకటకృష్ణ నాయకులు రమేష్, తనజీ పటేల్, నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

ముగిసిన శ్రావణమాస భజనలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతోపాటు తుక్కోజివాడి,తిమ్మోజివాడి, అమర్లబండ, ఉత్తునూర్, వజ్జపల్లి, తిర్మన్‌పల్లి, కుప్రియాల్ తదితర గ్రామాల్లో శ్రావణమాసం సందర్భంగా చేసిన నిత్య భజన కార్యక్రమం శనివారంతో ముగిసింది.ఆయా ఆలయాలు భజన కీర్తనలతో మారుమ్రోగాయి. భజన మండళ్ల సభ్యులు కొప్పుల నర్సారెడ్డి, జంగం గంగాధర్,కాటిపల్లి లక్ష్మీకాంతం, పోసాని దుర్గయ్య, కుమ్మరి శేఖర్,అశోక్‌రెడ్డి,విఠల్‌రెడ్డి,కేసీ బాబయ్య,శేఖర్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తి పాటలు పాడుతూ స్వామివారికి పల్లకీసేవ నిర్వహించారు. రాజాగౌడ్, సిద్దిరాంరెడ్డి, సదాశివుడు, గంగారాం, రాంచంద్రం, రవికుమార్, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఆధ్యాత్మికం

శనేశ్వర ఆలయంలో..

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని జయదుర్గా వైద్యనాథేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శని శింగనపురం శనేశ్వరుడి ఆలయంలో శనివారం పొలాల అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శనేశ్వరుడికి 19 ప్రదక్షిణలు చేసి తైలాభిషేకం చేసి దోష నివారణకై వైద్యనాథేశ్వరునికి జలాభిషేకం చేశారు. ఆలయ కమిటీ తరపున భక్తులకు ఉచితంగా తైలం సమకూర్చారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలోగల పార్వతీమాత ఆలయంలో శనివారం శ్రావణ మాసం చివరిరోజు అమావాస్య సందర్భంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతోపాటు ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారి సిద్దేశ్వర్ తదితరులు పాలొన్నారు.

భిక్కనూరులో అన్నదానం



భిక్కనూరు: మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద అమావాస్య అన్నప్రసాద పంపిణీ చేపట్టారు. ప్రతి నెల అమావాస్య రోజున ప్రజలందరికీ అన్న ప్రసాదాన్ని పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. అమావాస్య రోజున అన్నప్రసాదం వితరణతో ప్రపంచం సుఖశాంతులతో వెల్లివిరుస్తుందని పురాణాల్లో చెప్పబడి ఉందని అందుకే ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు వారు వివరించారు.